క్లుప్తంగా

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న పార్టీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి

రామకుప్పం: మండలంలోని విజలాపురానికి చెందిన చౌడమ్మ ఆదివారం మరణించింది. ఇది తెలుసుకున్న చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ స్థానిక సర్పంచ్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి ద్వారా మృతురాలి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యుడు బరకతుల్లా, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన



కంటి పరీక్షలు చేస్తున్న వైద్య నిపుణుడు

పలమనేరు: పట్టణంలోని లయన్స్ సేవా కేంద్రంలో ఆదివారం పీఈఎస్ ఆధ్వర్యంలో వేముల లక్ష్మయ్య శెట్టి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. 80మందికి కంటి పరీక్షలు చేశారు. వారిలో 16మందిని ఆపరేషన్లకు ఎంపిక చేసినట్టు డాక్టర్ రఘు మొదలియార్ తెలిపారు.

గెస్తింపల్లెలో..



వి.కోట: రక్తదానం చేస్తున్న యువకులు

వి.కోట: మండలంలోని గెస్తింపల్లెలో ఆదివారం ఆదివారం ఉచిత వైద్య, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్క్లబ్ నిర్వహించింది. శిబిరంలో 150 మంది బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేశారు. అలాగే 50 యూనిట్ల రక్తాన్ని దాతల నుంచి సేకరించినట్లు లయన్స్ క్లబ్ మండల శాఖ అధ్యక్షుడు లోకేష్ తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కో–ఆరినేటర్ సురేంద్ర, గౌడ, కార్యదర్శి మంజునాథ్, కోశాధికారి శబరీష్, సభ్యులు రమేష్ పాల్గొన్నారు.

మార్ట్‌ను ప్రారంభించిన మంత్రి



మార్ట్ ప్రారంభోత్సవంలో మంత్రి, ఎంపీ, జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే తదితరులు

వి.కోట: పట్టణంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, స్థానిక సర్పంచ్ పీఎస్ లక్ష్మి నూతనంగా ఏర్పాటు చేసిన పీఎస్ఎస్ హైపర్ మార్ట్‌ను ఆదివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. వారిని అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ సీఈఓ ప్రభాకర్, కుప్పం మున్సిపల్ చైర్మన్ సుధీర్, ఎంపీపీ రెడ్డెప్ప, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పీపీఎస్ ఏడో వార్షికోత్సవం

పలమనేరు: పట్టణంలోని ఏపీ ఎన్జీవోల సంఘ కార్యాలయంలో ఆదివారం పలమనేరు పరిరక్షణ సమితి ఏడో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సంఘ గౌరవాధ్యక్షులు ఆనంద్ బాబు, కార్యదర్శి నరసింహులు, సమితి అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్లై మాట్లాడారు. ప్రతి వ్యక్తి కొంత సమయం సేవా కార్యక్రమాలకు కేటాయిస్తే జీవన సాఫల్యత చేకూరుతుందన్నారు. సంస్థ సేవా కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కుప్పుస్వామి, ఎంపీడీఓ విద్యాసాగర్, ఎఫ్ఆర్వో శివన్న, డాక్టర్ మాధవి, రాజారెడ్డి, సెరికల్చర్ కిశోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీపీఎస్ అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్లై

ఉద్యోగోన్నతులు కల్పించాలి

చిత్తూరు కలెక్టరేట్ : ప్రభుత్వ స్కూళ్లలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా ఉద్యోగోన్నతి కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు. స్థానిక డీఈఓ కార్యాలయం పక్కనున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎస్టీయూ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కత్తి నరసింహారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలన్నారు. చాలా కాలంగా ఉద్యోగోన్నతుల కోసం ఎదురు చూస్తున్న సీనియర్ స్కూల్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వరరావు, రఘునాథరెడ్డి, గంటామోహన్, పురుషోత్తం, హేమచంద్ర, జిల్లా అధ్యక్షులు దేవరాజులురెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్, ఆర్థిక కార్యదర్శి మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా..హుషారుగా..



రైతు సంఘ భవన్ నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్

- అభివృద్ధి పనులకు మంత్రి పెద్దిరెడ్డి శంకుస్థాపన



ఆర్టీఓ కార్యాలయానికి భూమి కేటాయింపు ఉత్తర్వులను జేటీసీ బసిరెడ్డికి ఇస్తున్న మంత్రి

పుంగనూరు: పుంగనూరు మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం ప్రారంభించారు. మండలంలోని నెక్కుంది శ్రీఅగస్తీశ్వరస్వామి ఆలయంలో సుమారు రూ.3.35 కోట్లతో నిర్మించిన కల్యాణ మండపాన్ని మంత్రి తన సతీమణి స్వర్ణమ్మతో పూజలు చేసి ప్రారంభించారు. అలాగే ఇటుకనెల్లూరులో రూ.10 లక్షలతో నిర్మించిన అంబేడ్కర్ జ్ఞాన్ భవన్‌ను జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులుతో కలసి ప్రారంభించారు.పట్టణ సమీపంలోని బైపాస్ రోడ్డులో నూతన ఆర్టీవో కార్యాలయ నిర్మాణానికి జేటీసీ బసిరెడ్డి, డీటీసీ నిరంజన్‌రెడ్డి, ఆర్టీఓ నిరంజన్‌కుమార్‌రెడ్డి, ఆర్టీఓ సునీల్‌కుమార్‌తో కలసి భూమి పూజ చేశారు. ఇందుకుగాను 2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు అందజేశారు. అక్కడ మొక్కలు నాటారు. రాంపల్లె వద్ద ముస్లింల నాయకుడు జహుర్‌బాషా నిర్మించిన మసీదును ప్రారంభించారు. గూడూరుపల్లె వద్ద నూతన బ్రాహ్మణ కమ్యూనిటీ భవన నిర్మాణానికి సంఘ ప్రతినిధులు రామకృష్ణ, సురేంద్రబాబు, రామమూర్తితో కలసి ప్రారంభించారు. అలాగే రోటరీ భవన పనులను డాక్టర్లు ప్రభాకర్, శరణ్‌తో కలసి ప్రారంభించారు. మానవత స్వచ్ఛంద సంస్థ భవన పనులను నారాయణరెడ్డి, డాక్టర్ సందీశ్వర్‌తో కలసి ప్రారంభించారు. వాల్మీకి భవనం పనులను డాక్టర్ శివ, అద్దాలనాగరాజతో, రైతు భవన పనులను హరినాథరెడ్డి, సుజాత, జానకితో, సెబ్ కార్యాలయాల నిర్మాణ పనులను సీఐలు రవి, జయలక్ష్మితో కలసి మంత్రి ప్రారంభించారు. మంత్రికి వేదపండితులు మేళతాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికి , ఆశీర్వచనం పలికారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు జింకా వెంకటాచలపతి, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, పార్టీ మండల కన్వీనర్ చెంగారెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలుద్దాం



మహిళలతో మాట్లాడుతున్న దుర్గ

శాంతిపురం: సంక్షేమ పథకాల అమల్లో పేదలకు పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ కోరారు. ఆదివారం ఆమె మొరసనపల్లె పంచాయతీలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలను కలిసి చీర, పసుపు, కుంకుమ అందజేశారు. ఆమె మాట్లాడుతూ, డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేయడంతో పాటు అమ్మ ఒడి, ఆసరా, చేయూత లాంటి అనేక పథకాలకు మహిళలను మాత్రమే లబ్ధిదారులుగా చేసిన ఘనత సీఎంకు దక్కిందన్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనే ఆలోచనతో పార్టీలకతీతంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న వైఎస్సార్ సీపీకి మహిళాలోకం అండగా నిలవాలని ఆమె కోరారు. కుప్పం నియోజకవర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు జగనన్న పాలనతోనే గుర్తింపు దక్కిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, సర్పంచ్ జగదీష్, ఎంపీటీసీ ఆర్ముగం, రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలు ఏర్పాటు చేయరూ!



వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్న స్థానికులు

కుప్పం రూరల్: మున్సిపాలిటీలోని డీకే పల్లె–మోడల్ కాలనీ మధ్య వీధి దీపాలు, సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. తరచూ ఈ మార్గంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, యువకులు, వృద్ధులు గాయాలపాలవుతున్నారన్నారు. శనివారం రాత్రి సైతం వెంకటాచలం అనే యువకుడు ద్విచక్రవాహనం నుంచి అదుపు తప్పి కింద పడి తీవ్రగాయాల పాలయ్యాడన్నారు. ప్రమాదాలకు అడ్డుకట్ట వేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



మంత్రిని కలసిన మున్సిపల్ చైర్మన్

కుప్పం: రాష్ట్ర విద్యుత్, అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కలిశారు. వైఎస్సార్ సీపీ చిత్తూరు జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షుడిగా తనను నియమించడంతో ఆయన మంత్రిని కలసి కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్సార్ సీపీ నియామకాలు

- పలువురికి నియామక పత్రాలు

జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుబ్రమణ్యం నాయుడు



ఆర్వీ సుబ్రమణ్యం నాయుడు

పలమనేరు: పట్టణానికి చెందిన ఆర్వీ సుబ్రమణ్యం నాయుడుని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. జిల్లా, నియోజకవర్గంలోని ముఖ్య నేతలకు తాను రుణపడి ఉంటానని, పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా పాటు పడతానని ఆయన చెప్పారు.


జిల్లా యూత్ సెక్రటరీగా కిరణ్



కిరణ్ కుమార్

సోమల: జిల్లా వైఎస్సార్ సీపీ యూత్ విభాగం కార్యదర్శిగా మండలంలోని కందూరుకు చెందిన టి.కిరణ్ కుమార్‌ని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు హేమంత్ కుమార్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

సదుం వాసులకు స్థానం



మస్తాన్



కృష్ణయ్య

సదుం: వైఎస్సార్‌సీపీ జిల్లా విభాగంలో సదుం మండల వాసులకు స్థానం కల్పించారు. పార్టీ మైనారిటీ సెల్ జిల్లా సెక్రటరీగా రిటైర్డ్ టీచర్ మస్తాన్, చేనేత విభాగం జిల్లా జనరల్ సెక్రటరీగా జాండ్రపేటకు చెందిన పీవీ. కృష్ణయ్యను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.


జాయింట్ సెక్రటరీగా రాజమూర్తి



రాజమూర్తి

పులిచెర్ల(కల్లూరు): చిత్తూరు జిల్లా వైఎస్సార్ సేవాదళ్ కమిటీ జాయింట్ సెక్రటరీగా మండలంలోని కొత్తపేటకు చెందిన బి.రాజమూర్తి నియమితులయ్యారు. తనకీ పదవి రావడానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి కారణమని కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుపుకోసం తనవంతు కృషి చేస్తానన్నారు.

జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీగా రెడ్డి ప్రశాంత్ రెడ్డి



రెడ్డి ప్రశాంత్ రెడ్డి

రొంపిచెర్ల: వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శిగా మండలానికి చెందిన వి.రెడ్డి ప్రశాంత్ రెడ్డిని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం ఆదివారం ఆదేశాలు జారీ చేసింది. మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి తదితరులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి, ఎన్నికల్లో విజయానికి కృషి చేస్తానని ప్రశాంత్ తెలిపారు.

మండల కో–కన్వీనర్‌గా హరినాథ్‌రెడ్డి



హరినాథ్‌రెడ్డికి నియామక పత్రాన్ని ఇస్తున్న ఎమ్మెల్సీ భరత్

గుడుపల్లె: వైఎస్సార్ సీపీ మండల కో–కన్వీనర్‌గా పొగురుపల్లెకు చెందిన హరినాథ్‌రెడ్డిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ ఆదివారం నియమించారు. రాబోవు ఎన్నికల్లో గుడుపల్లెలో పార్టీకి మెజార్టీ తెచ్చే దిశగా పనిచేయాలని భరత్ ఆయనకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

శాంతిపురం వాసులకు..



హేమంత్ కుమార్



గంగాధర్

శాంతిపురం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా సోగడబల్లకు చెందిన కె.హేమంత్ కుమార్‌రెడ్డి, మండల ప్రచార కార్యదర్శిగా తుమ్మిశికి చెందిన జె.ఎల్.గంగాధర్ నియమితులయ్యారు. వారికి నియామకపత్రాలను జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భరత్ ఆదివారం అందజేశారు.

ఎన్ని పార్టీలు జతకట్టినా గెలుపు మాదే

- మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం
- మాట నిలబెట్టుకున్న సీఎంను ఆదరించండి
- సంక్షేమ, అభివృద్ధి పథకాలే మా అస్త్రాలు
- వైఎస్సార్ ఆసరా' పంపిణీలో ఎమ్మెల్యే వెంకటేగౌడ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

వి.కోట: రాష్ట్రంలో ఎన్ని పార్టీలు జతకట్టినా రాబోవు ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్సార్ సీపీయేనని ఎమ్మెల్యే వెంకటేగౌడ ఉద్ఘాటించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళాభ్యున్నతికి పెద్ద పీట వేశారని, సీఎం వల్ల మేలు పొందిన ప్రజలు ఆయన వైపే ఉన్నారన్నారు. ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో వైఎస్సార్ 4వ విడత నిధుల మెగా చెక్కును అశేష జన సందోహం నడుమ చెక్కును స్వయం సహాయక సంఘాలకు పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. సభా ప్రాంగణంలో సీఎం చిత్రపటానికి లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం అమలు చేస్తున్న పథకాలతో మహిళలు స్వావలంబన దిశగా పయనిస్తున్నారన్నారు. మండలానికి చెందిన 1290 స్వయం సహాయ సంఘాల గ్రూపులకు 4వ విడత ఆసరా పథకం కింద రూ.11.77 కోట్లను మంజూరు చేసిన ఘనత సీఎంకే దక్కిందన్నారు.

గెలిచే ధైర్యం లేక పొత్తులకు చంద్రబాబు వెంపర్లాట

చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేక దత్తపుత్రుడితో సహా పలు పార్టీలతో పొత్తుల కోసం వెంపర్లాడుతున్నారని ఎమ్మెల్యే అపహాస్యం చేశారు. గతంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అటకెక్కించిన బాబు ఇప్పుడు కొత్త వాగ్దానాలతో మరోసారి ప్రజలను వంచించేందుకు చూస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ చేస్తానని స్వయం సహాయక సంఘాలకు హామీ ఇచ్చిన బాబు నిలువునా ముంచారని, నిరుద్యోగభృతి ఇవ్వలేదని గుర్తు చేశారు. మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల్లో 99 శాతం వాటిని జగనన్న అమలు చేశారని, బిడ్డల ఉజ్వల భవితకు విద్యారంగంలో బలమైన పునాదులు వేశారని, వాటి ఫలాలను సైతం అందుకుంటున్నారన్నారు. అవే ఇప్పుడు తమ ఎన్నికల అస్త్రాలని, అందుకే ధైర్యంగా ప్రజలను ఓట్లను అడుతున్నట్టు స్పష్టం చేశారు. మంచి చేసిన జగనన్ననను మరోసారి ఆశీర్వదిస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు.

జగనన్నను గెలిపించుకుందాం: సుభాష్

గతంలో తెలుగుదేశం పార్టీ పలు హామీలు ఇచ్చి నెరవేర్చిన పాపానపోలేదని చంద్రబాబునాయుడు కుట్రలను, కుతంత్రాలను చూసి, విసిగి వేసారి ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి, వైఎస్సార్ సీపీలో చేరినట్టు పలమనేరుకు చెందిన టీడీపీ మాజీ అధ్యక్షుడు సుభాష్‌చంద్రబోస్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటమీద నిలబడే స్వభావానికి తాను ఆకర్షితుడైనట్టు చెప్పారు. తాను టీడీపీలో ఉన్నప్పుడు ఏ ఒక్క హామీనీ చంద్రబాబు నిలబెట్టుకోలేదని విమర్శించారు. చంద్రబాబు జగన్‌మోహన్‌రెడ్డి ఓడించడానికి దుష్టశక్తులతో వస్తున్నాడని, ఆ శక్తులకు బుద్ధి చెప్పి ప్రజలు మరోసారి జగనన్నను సీఎంగా చేసుకోవాలని కోరారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యేతోపాటు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెలుగు సభ్యుల ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు, వైస్ ఎంపీపీ లక్ష్మణ్‌రెడ్డి, తమీమ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఏ గౌస్, పార్టీ మండల కన్వీనర్ బాలగురునాథ్, సింగిల్‌విండో చైర్మన్లు శ్రీరాములరెడ్డి, గోపిరెడ్డి, సచివాలయ కన్వీనర్ కిషోర్‌రెడ్డి, యువత అధ్యక్షుడు బాలాజి, నాయకులు ధవనంభక్త, బాబురావ్ ప్రతాప్‌రెడ్డి, కృష్ణమూర్తి, కుమార్ రాజా, మురళి, ఏపీఎం సుబ్రమణ్యం, వెలుగు సీసీలు ,గృహసారథులు, సచివాలయ ఉద్యోగులు, వెలుగు సభ్యులు, వలంటీర్లు పాల్గొన్నారు.





లబ్ధిదారులకు ఆసరా చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, బోస్ తదితరులు, సమావేశానికి హాజరైన మహిళలు

ట్రాక్టర్ బోల్తా ఒకరికి తీవ్రగాయాలు



గాయపడ్డ కుమారస్వామి

సదుం: ట్రాక్టర్ బోల్తా పడి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు..గొంగివారిపల్లెకు చెందిన కుమారస్వామి(48) వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టరుకు రోటావేటర్‌తో పొలం వద్దకు వెళ్తుండగా, పొలం గట్టు ఎక్కే ప్రయత్నంలో ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ఇంజిన్ కింద అతను పడడంతో గాయపడ్డాడు.అతనిని సదుం సీహెచ్‌సీకి తీసుకువచ్చి, మెరుగైన చికిత్స నిమిత్తం 108లో తిరుపతి స్విమ్స్‌కు తరలించారు.

సినీ నటి ప్రణీత సందడి



ర్యాంప్ వాక్‌లో విద్యార్థినులతో సినీ నటి ప్రణీత

కుప్పం: సినీ నటి ప్రణీత కుప్పం ఐఆర్ఎం విద్యాసంస్థలో విద్యార్థుల నడుమ సందడి చేశారు. ఆదివారం ఐఆర్ఎం విద్యాసంస్థల వార్షికోత్సవం సందర్భంగా ఆమె అతిథిగా హాజరయ్యారు. ఇక్కడ విద్యార్థులకు నిర్వహించిన ర్యాంప్ వాక్‌లో ఉత్సాహం నింపారు. ర్యాంప్ వాక్‌లో మిస్టర్ కుప్పం, మిస్ కుప్పంగా జగదీష్, కావ్య ఎంపికయ్యారు. మిస్ కుప్పంకు ప్రణీత కిరీటం అలంకరించారు. విద్యార్థులతో కలసి నృత్యం చేసి యువతను కిర్రెత్తించారు. అనంతరం కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను కళాశాల చైర్మన్ దయానిధి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

పాటల పోటీల విజేతలకు బహుమతులు



చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న కళాతరంగిణి నిర్వాహకులు

బైరెడ్డిపల్లె: కళాతరంగిణి సంగీత, నృత్య శిక్షణా కేంద్రంలో ఆదివారం చిన్నారులకు నిర్వహించిన పాటల పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. భక్తి, జానపద, సినిమా పాటల విభాగాల్లో ఎంపికైన చిన్నారులకు విశ్రాంత సెరికల్చర్ అధికారి మునిరత్నం, విశ్రాంత ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. వారు మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు కళల్లో కూడా రాణించి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారుల్లో దాగివున్న కళాప్రతిభను వెలికితీసేందుకు కళాతరంగిణి సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మేఘన, మేనక, రిత్విక్, లహరి, హిమన్య, అక్షిత, శిరీష, మమత, చిత్ర, మధుశ్రీ, యామిని ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో కళాతరంగిణి వ్యవస్థాపకులు రాజేష్‌బాబు, సీనియర్ ఆర్టిస్టులు మస్తాన్, రాజగోపాల్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పైపులైను ఏర్పాటు



పైపులైను పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ రాజ్‌గోపాల్

రామకుప్పం: మండలంలోని బందార్లపల్లె పంచాయతీ తగరాల తండాలో స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన బోరు పైపులైను వేశారు. గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు సర్పంచ్ రాజ్‌గోపాల్ ద్వారా సమస్యను ఎమ్మెల్సీ భరత్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఆయన స్పందించారు. ఎమ్మెల్సీ ఆదేశాలతో సంబంధిత అధికారులు 500 మీటర్ల పైపులైను వేశారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ రామలింగారెడ్డి, కో–కన్వీనర్ చంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, మంజునాథ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం



ఫుట్‌బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పవిత్ర

పలమనేరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం పట్టణ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పవిత్ర ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. క్రీడా స్ఫూర్తితో ఆడాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, కౌన్సిలర్ శ్యామ్ సుందర్‌రాజ్, గంగమ్మగుడి చైర్మన్ కండల నరేష్, ఆస్పత్రి సభ్యులు ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

తులసీనాథంకు సత్కారం



తులసీనాథం నాయుడును సన్మానిస్తున్న కేజీఎఫ్ కళాసమితి నిర్వాహకులు

పలమనేరు: కర్ణాటకలోని కేజీఎఫ్ తెలుగు కళా సమితి ఆదివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పట్టణానికి చెందిన తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసీనాథం నాయుడును ఘనంగా సత్కరించారు. నిర్వాహకులు ఈశ్వర్‌ప్రసాద్ మాట్లాడుతూ, తాము కర్ణాటకలో ఐదు దశాబ్దాలుగా తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తూ ఏటా సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు యుగంధర్‌బాబు, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్‌ను ప్రోత్సహించాలి

చిత్తూరు రూరల్: వ్యవసాయ రంగంలో సోలార్ సిస్టం (సౌర విధానం) ద్వారా విద్యుత్‌ను రైతులకు ప్రభుత్వం అందించేలా ప్రోత్సాహం ఇవ్వాలని రైతు సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు కోరారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సంఘ సభ్యులు విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ వాడకం రాష్ట్రంలో మరింతగా పెరుగుతోందన్నారు. వ్యవసాయ రంగంలో విద్యుత్ తప్పనిసరి కావడంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ రాబడిని పెంచుకోవడానికి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో సోలార్ సిస్టంను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తద్వారా విద్యుత్‌కు చెల్లించే ఖర్చు తగ్గించడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం సోలార్ సిస్టంపై దృష్టి పెట్టాలని కోరారు. సమావేశంలో రైతు సంఘ నాయకులు జయచంద్ర, భూపతి తదితరులు పాల్గొన్నారు.